Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము
# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 28] AMARAVATI, FRIDAY, 22nd SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd September, 2023.

## L. A. Bill No. 28 of 2023

**A BILL TO PROVIDE FOR THE CONSTITUTION AND REGULATION OF A SECURITY IN THE STATE OF ANDHRA PRADESH FOR PROVIDING PROXIMATE SECURITY TO THE CHIEF MINISTER OF ANDHRA PRADESH AND HIS IMMEDIATE FAMILY MEMBERS AND FOR MATTERS CONNECTED THEREWITH.**

Be it enacted by the Legislature of the state of Andhra Pradesh in the Seventy -fourth year of the republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Special Security Group Act, 2023. Short title, extent and commencement.

(2) It shall come into force such date as the State Government may, by notification in the Official Gazette, appoint.

2. In this Act, unless the context otherwise requires; Definitions.

(a) "active duty" in relation to a member of the Group means any duty as such member during the period when he is posted to physically protect the Chief Minister and the members of his/her immediate family wherever he or she or they may be;

(b) "Director" means the in-charge of the Group appointed under sub-section (1) of Section 5;

(c) "Group" means the' Andhra Pradesh Special Security Group constituted under section 4;

(d) "Member of the Group" means a person who has been appointed to the Group by the prescribed authority whether before or after the commencement of the Act;

(e) "Members of the immediate family" means wife, husband, children and parents;

(f) "Prescribed" means prescribed by rules made under this Act.

(g) "proximate security" means protection provided from close quarters, during journey by road, rail, aircraft, watercraft or on foot or any other means of transport and shall include the places of functions, engagements, residence or halt and shall comprise ring round teams, isolation cordons, the sterile zone around, and the rostrum and access control to the person or members of his/her immediate family.

(h) All words and expressions used and not defined in this Act but defined in the Indian Pena! Code shall have the meanings respectively assigned to them in that code.

Members subject to this Act.

3. Every member of the group shall be subject to this Act, wherever he may be.

Constitution of the Group.

4. (1) There shall be a separate security group in the State of Andhra Pradesh called the Andhra Pradesh Special Security Group for providing proximate security to the Chief Minister and the members of his/her immediate family.

(2) Subject to that provisions of the Act, the Group shall be constituted in such manner as may be prescribed and the terms and conditions of service of the members of the Group shall be such as may be prescribed, with the objective of providing security as envisaged under this Act.

(3) Notwithstanding anything contained in this section, any person or any member of any other Police force of the State may be appointed to the Group by the Andhra Pradesh State Government by a general or special order and for such period as may be specified in such order and the person so appointed shall, during the period of his appointment, be deemed to be a member of the Group, and the provisions of this Act shall, so far as may be, apply to such person or member.

5. (1) The general superintendence, direction and control of the group shall vest in, and be exercised by, the State Government and subject thereto and to the provisions of this Act and the rules, the command and supervision of the Group shall vest in an officer to be appointed by the Andhra Pradesh State Government as the Director of the group. Control, Direction, etc.

Provided that the Government may, by general or special order, delegate any of their powers under this sub-section, to such officer or authority as may be specified in such order.

(2) The Director shall, In the discharge of his duties under this Act, be assisted by such number of Additional Directors, Deputy Directors and other officers as may be appointed by the .State Government.

(3) The scale and level of proximate security shall be such as may be determined by the Director.

6. Every member of the Group shall be liable to serve in any part of the State of Andhra Pradesh or in any other part of India as well as outside India. Liability for service in and outside India.

7. Every member of the Group, not on leave or under suspension, shall, for all purposes of this Act, be always on active duty and may at any time be employed or deployed in any manner which is consistent with the duties and responsibilities of the Group under this Act. Members of the Group always on active duty.

8. No member of the Group shall be at liberty,- Resignation and withdrawal from the post.

(a) To resign from his appointment during the term of his engagements; or

(b) To withdraw himself from all or any of the duties of his appointment except with the previous permission in writing of the prescribed authority.

Assistance to Group.

**9.** It shall be the duty of every Ministry and Department of the State Government or every local or other authority or every civil authority to act in aid of the Director or any member of the Group whenever called upon to do so in furtherance of the duties and responsibilities assigned to such member of the Group.

Protection of action taken under this Act.

**10.** No suit, prosecution or other legal proceeding shall lie against the Group or any member thereof on whom powers have been conferred or duties have been imposed under this Act, for any order issued or any rule made there-under for anything which is in good faith done or purported to be done or omitted to be done in pursuance of this Act or any order issued or any rule made there-under or any order issued under any such rule.

Power to make rules.

**11.** (1)The State Government may by notification in the official Gazette, make rules for carrying out the provisions of this Act to effectuate the purposes of this Act.

(2) In particular and without prejudice to the generality of the foregoing power such rules may provide for all or any of the following matters namely,-

(a) The manner in which the Group shall be constituted and the terms and conditions of service of its members under sub-section (2) of section 4;

(b) Any other matter which has to be, or may be, prescribed.

Establishment of a separate Training School to provide specialised Training.

**12.** A separate State-of-art training Centre is required to be established for imparting training to the personnel of SSG which is a highly specialized task requiring exceptional of physical and mental skills, which are distinct from regular policing duties.

Laying of orders and rules

**13.** Every rule made under section 11 shall be laid as soon as may be after it is issued or made, before each House of Legislature while it is in Session for a total period of thirty days which may be comprised in one Session or in two or more successive Sessions, and if, before the expiry of the Session immediately following the Session or the successive Sessions aforesaid, both houses agree in making any modification in the order or the rule or both Houses agree that the order or rule, should not be made, the order or rule shall thereafter have effect only in such modified form or be of no effect, as the case may be; so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that order or rule:

**14.** (1) The A.P Special Security Group in existence at the commencement of this Act shall be deemed to be the group constituted under this Act.

**Provision as to existing Special Security Group**

(2) The members of the A.P. Special Security Group in existence at the commencement of this Act shall be deemed to have been appointed as such under this Act.

(3) Anything done or any action taken before the commencement of this Act in relation to the constitution of the A.P. Special Security Group referred to in sub-section (1) and in relation to any person appointed, shall be as valid and as effective in law as if such thing or action was done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The SSG (Special Security Group) of Intelligence Department, AP is entrusted with the crucial responsibility of providing proximate security to the Hon'ble Chief Minister and members of his immediate family. These duties require highly specialised skills and utmost sensitivity in their execution.

To further enhance the credibility and legitimacy of SSG organization and to ensure accountability, it is proposed for enactment of a legislation that would provide the necessary legal framework for its operations. This legislative sanctity will reinforce the significance of group's responsibilities, establish procedures and also ensure proper accountability of all stakeholders. Additionally, it will grant SSG personnel the legal immunity needed to carry out their duties in ensuring the security of the HCM.

The Bill seeks to give effect to the above objectives and decisions.

**TANETI VANITA**,
*Minister for Home & Disaster Management*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 2(d), 2(f), 4(2), 8(b), 11(1) and 11(2)(b) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**TANETI VANITA,**
*Minister for Home & Disaster Management*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Special Security Group Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**TANETI VANITA**,
*Minister for Home & Disaster Management*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 28 వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి మరియు అతని సమీప కుటుంబ సభ్యులకు సమీప భద్రతను కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భద్రత ఏర్పాటు మరియు నియంత్రణ కొరకు మరియు దానికి సంబంధించిన విషయముల కొరకు నిబంధించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపు చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప; నిర్వచనములు.

(ఎ) "క్రియాశీల విధి" అనగా గ్రూపులోని ఒక సభ్యునికి సంబంధించి ముఖ్యమంత్రి మరియు అతని/ఆమె సమీప కుటుంబ సభ్యులను, అతను లేక ఆమె లేక వారు ఎక్కడ ఉన్ననూ, భౌతికముగా రక్షించుటకై నియమించబడిన కాలావధిలో అట్టి గ్రూపు సభ్యునిగా ఏదేని విధి అని అర్థము;

(బి) "డైరెక్టరు" అనగా 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన గ్రూపు ఇన్‌ఛార్జ్ అని అర్థము;

(సి) "గ్రూపు" అనగా 4వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపు అని అర్థము;

(డి) "గ్రూపు సభ్యుడు" అనగా ఈ చట్టము ప్రారంభమునకు ముందు అయినా లేక తరువాత అయినా విహిత ప్రాధికారిచే గ్రూపుకు నియమించబడినట్టి వ్యక్తి అని అర్థము;

(ఇ) "సమీప కుటుంబ సభ్యులు" అనగా భార్య, భర్త, పిల్లలు మరియు తల్లిదండ్రులు అని అర్థము;

(ఎఫ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(జి) "సమీప భద్రత" అనగా రోడ్డు, రైలు, విమానము, పడవ ద్వారా లేదా కాలినడకన లేదా ఏదేని ఇతర సాధనముల ద్వారా ప్రయాణించు సమయములో సమీప నివాస కేంద్రముల నుండి కల్పించబడు రక్షణ అని అర్థము మరియు ఇందులో వేడుకలు, కార్యవ్యవహారములు, నివాసము లేదా మజిలీ చేరియుండును మరియు రింగురోడ్ టీములు, ఐసోలేషన్ కార్డన్స్, స్టెరైల్‌జోన్ ఎరౌండ్ మరియు సదరు వ్యక్తికి లేదా అతని/ఆమె సమీప కుటుంబ సభ్యులకు రోస్ట్రమ్ మరియు యాక్సిస్ కంట్రోల్ చేరియుండును;

(హెచ్) ఈ చట్టములో ఉపయోగించబడి మరియు నిర్వచింపబడని, అయితే భారత శిక్షాస్మృతిలో నిర్వచింపబడిన అన్ని పదములు మరియు పదబంధములు, ఆ స్మృతిలో వాటికి వరుసగా ఒసగబడిన అర్థములనే కలిగియుండవలెను.

ఈ చట్టమునకు లోబడి సభ్యులు.

3. గ్రూపులోని ప్రతియొక సభ్యుడు అతను ఎక్కడున్ననూ, ఈ చట్టమునకు లోబడి ఉండవలెను.

గ్రూపు ఏర్పాటు.

4. (1) ముఖ్యమంత్రి మరియు అతని/ఆమె సమీపకుటుంబ సభ్యులకు సమీప భద్రతను కల్పించుట కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపు అని పేర్కొనబడే ఒక ప్రత్యేక భద్రతా గ్రూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉండవలెను.

(2) ఈ చట్టపు నిబంధనలకు లోబడి ఈ గ్రూపు ఈ చట్టము క్రింద ఉద్దేశించినట్లుగా భద్రతను కల్పించే ఉద్దేశముతో విహితపరచబడునట్టి రీతిలో ఈ గ్రూపు ఏర్పాటు చేయబడవలెను మరియు గ్రూపు సభ్యుల సర్వీసు నిబంధనలు మరియు షరతులు విహితపరచబడినట్లుగా ఉండవలెను.

(3) ఈ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికీ, రాష్ట్రములోని ఏదేని ఇతర పోలీసు దళమునకు చెందిన ఎవరేని వ్యక్తి లేక ఎవరేని సభ్యుడు, ఒక సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా మరియు అట్టి ఉత్తరువులో నిర్దిష్టపరచిన కాలావధి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే సదరు గ్రూపునకు నియమించబడవచ్చును మరియు అట్లు నియమించబడిన వ్యక్తి, అతని నియామక కాలావధిలో అట్టి గ్రూపు సభ్యునిగా భావించబడవలెను మరియు ఈ చట్టపు నిబంధనలు అది ఉన్నంతవరకు అట్టి వ్యక్తి లేదా సభ్యునికి వర్తించును.

నియంత్రణ, నిర్దేశము మొదలుగునవి.

5. (1) గ్రూపు యొక్క సాధారణ అధీక్షణ, నిర్దేశము మరియు నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వమునకు నిహితమై ఉండి దానిచే వినియోగించబడవలెను మరియు ఈ చట్టపు నిబంధనలకు మరియు నియమములకు లోబడి గ్రూపు అధికారము మరియు అధీక్షణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వముచే గ్రూపు డైరెక్టరుగా నియమించబడిన అధికారికి నిహితమైయుండును:

అయితే, ప్రభుత్వము సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఏవేని వారి అధికారములను, అట్టి ఉత్తరువులో నిర్దిష్టపరచబడునట్టి అధికారి లేదా ప్రాధికార సంస్థకు ప్రత్యాయోజనము చేయవచ్చును.

(2) డైరెక్టరు, ఈ చట్టము క్రింద అతని విధులను నిర్వర్తించుటలో, రాష్ట్ర ప్రభుత్వముచే నియమించబడునట్టి సంఖ్యలో అదనపు డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు మరియు ఇతర అధికారుల సహాయమును పొందవలెను.

(3) సమీప భద్రత శ్రేణి మరియు స్థాయి, డైరెక్టరుచే నిర్ధారించబడునట్లుగా ఉండవలెను.

భారతదేశం లోపల మరియు బయట సేవ బద్ధత.

6. గ్రూపులోని ప్రతియొక సభ్యుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏ ప్రాంతములోనైనా లేదా భారతదేశములో ఏ ప్రాంతములోనైనా అదే విధముగా భారతదేశం బయట సేవలందించుటకు బద్ధులైయుందురు.

7. సెలవు లేదా సస్పెన్షనులో లేని గ్రూపు ప్రతియొక సభ్యుడు ఈ చట్టపు అన్ని ప్రయోజనముల నిమిత్తము ఎల్లప్పుడూ క్రియాశీల విధిలో ఉండవలెను మరియు ఈ చట్టము క్రింద గ్రూపు విధులు మరియు బాధ్యతలతో సంగతముగా ఉన్న ఏదేని రీతిలో ఏ సమయములోనైనా నియోగించబడవచ్చును లేక మోహరింపబడవచ్చును. గ్రూపు సభ్యులు ఎల్లప్పుడు క్రియాశీల విధిలో ఉండుట.

8. గ్రూపులోని ఏ సభ్యుడూ,- పదవి నుండి రాజీనామా మరియు ఉపసంహారణ.

(ఎ) అతని కార్యవ్యవహారముల గడువు కాలములో అతని నియామకము నుండి రాజీనామా చేయుటకు; లేదా

(బి) విహిత ప్రాధికారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతితో తప్ప అతని నియామకపు విధులు అన్నిటి నుండి లేదా వాటిలో దేనినుండైనా తనకు తానుగా ఉపసంహరించుకొనుటకు స్వేచ్ఛ ఉండదు.

9. గ్రూపులోని అట్టి సభ్యునకు అప్పగించిన విధులు మరియు బాధ్యతల సంసిద్ధి కోసం గ్రూపు డైరెక్టరు లేదా ఎవరేని సభ్యుడు సహాయము అడిగినపుడు, ప్రతియొక మంత్రిత్వశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వము లేదా ప్రతియొక స్థానిక లేదా ఇతర ప్రాధికార సంస్థ లేదా ప్రతియొక సివిలు ప్రాధికార సంస్థ అట్లు వ్యవహరించుటకు బాధ్యత వహించవలెను. గ్రూపుకు సహాయము.

10. ఈ చట్టము లేదా దాని క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువు లేదా చేసిన ఏదేని నియమము లేదా ఏదేని అట్టి నియమము క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువును పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన లేదా చేయుట వదిలివేసిన దేని కొరకైనా జారీచేసిన ఏదేని ఉత్తరువు లేదా దాని క్రింద చేసిన ఏదేని నియమము కొరకు ఈ చట్టము క్రింద అధికారములను ప్రదత్తము చేయబడిన లేదా విధులు విధించబడిన గ్రూపు లేదా దానికి చెందిన ఎవరేని సభ్యునిపై ఎట్టి దావా, ప్రాసిక్యూషను లేదా ఇతర న్యాయ ప్రొసీడింగు చేయరాదు. ఈ చట్టము క్రింద తీసుకొనిన చర్యకు రక్షణ.

11. (1) రాష్ట్ర ప్రభుత్వము అధికారిక గెజిటులో అధిసూచన ద్వారా ఈ చట్టపు ప్రయోజనములను సఫలం చేయుటకై ఈ చట్టములోని నిబంధనలను అమలుచేయుట కొరకు నియమములను చేయవచ్చును. నియమములను చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకముగాను మరియు పైన తెలియజేసిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము లేకుండాను అట్టి నియమములు ఈ క్రింది అన్నీ లేదా ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా,-

(ఎ) గ్రూపును ఏర్పాటు చేయబడవలసిన రీతి మరియు 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద దాని సభ్యుల సేవా నిబంధనలు మరియు షరతులు;

(బి) విహితపరచవలసిన లేక విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

12. ఎస్ఎస్‌జి సిబ్బందికి శిక్షణ ఇచ్చుటకు ఒక ప్రత్యేక అత్యున్నత శిక్షణా కేంద్రమును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఇది క్రమానుగత పోలీసింగ్ విధులకు భిన్నమైన అసాధారణ శారీరక మరియు మానసిక నైపుణ్యాలు అవసరమయ్యే అత్యంత ప్రత్యేక కార్యము. ప్రత్యేక శిక్షణను ఇచ్చుటకై ప్రత్యేక శిక్షణ పాఠశాలను ఏర్పాటు చేయుట.

గ్రూపు సభ్యులు ఎల్లప్పుడు క్రియాశీల విధిలో ఉండుట.

7. సెలవు లేదా సస్పెన్షనులో లేని గ్రూపు ప్రతియొక సభ్యుడు ఈ చట్టపు అన్ని ప్రయోజనముల నిమిత్తము ఎల్లప్పుడూ క్రియాశీల విధిలో ఉండవలెను మరియు ఈ చట్టము క్రింద గ్రూపు విధులు మరియు బాధ్యతలతో సంగతముగా ఉన్న ఏదేని రీతిలో ఏ సమయములోనైనా నియోగించబడవచ్చును లేక మోహరింపబడవచ్చును.

పదవి నుండి రాజీనామా మరియు ఉపసంహరణ.

8. గ్రూపులోని ఏ సభ్యుడూ,-

(ఎ) అతని కార్యవ్యవహారముల గడువు కాలములో అతని నియామకము నుండి రాజీనామా చేయుటకు; లేదా

(బి) విహిత ప్రాధికారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతితో తప్ప అతని నియామకపు విధులు అన్నిటి నుండి లేదా వాటిలో దేనినుండైనా తనకు తానుగా ఉపసంహరించుకొనుటకు స్వేచ్ఛ ఉండదు.

గ్రూపుకు సహాయము.

9. గ్రూపులోని అట్టి సభ్యునకు అప్పగించిన విధులు మరియు బాధ్యతల సంసిద్ధి కోసం గ్రూపు డైరెక్టరు లేదా ఎవరేని సభ్యుడు సహాయము అడిగినపుడు, ప్రతియొక మంత్రిత్వశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వము లేదా ప్రతియొక స్థానిక లేదా ఇతర ప్రాధికార సంస్థ లేదా ప్రతియొక సివిలు ప్రాధికార సంస్థ అట్లు వ్యవహరించుటకు బాధ్యత వహించవలెను.

ఈ చట్టము క్రింద తీసుకొనిన చర్యకు రక్షణ.

10. ఈ చట్టము లేదా దాని క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువు లేదా చేసిన ఏదేని నియమము లేదా ఏదేని అట్టి నియమము క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువును పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన లేదా చేయుట వదిలివేసిన దేని కొరకైనా జారీచేసిన ఏదేని ఉత్తరువు లేదా దాని క్రింద చేసిన ఏదేని నియమము కొరకు ఈ చట్టము క్రింద అధికారములను ప్రదత్తము చేయబడిన లేదా విధులు విధించబడిన గ్రూపు లేదా దానికి చెందిన ఎవరేని సభ్యునిపై ఎట్టి దావా, ప్రాసిక్యూషను లేదా ఇతర న్యాయ ప్రొసీడింగు చేయరాదు.

నియమములను చేయుటకు అధికారము.

11. (1) రాష్ట్ర ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ఈ చట్టపు ప్రయోజనములను సఫలం చేయుటకై ఈ చట్టములోని నిబంధనలను అమలుచేయుట కొరకు నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగాను మరియు పైన తెలియజేసిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము లేకుండాను అట్టి నియమములు ఈ క్రింది అన్నీ లేదా ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా,-

(ఎ) గ్రూపును ఏర్పాటు చేయబడవలసిన రీతి మరియు 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద దాని సభ్యుల సేవా నిబంధనలు మరియు షరతులు;

(బి) విహితపరచవలసిన లేక విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

ప్రత్యేక శిక్షణను ఇచ్చుటకై ప్రత్యేక శిక్షణ పాఠశాలను ఏర్పాటు చేయుట.

12. ఎస్ఎస్‌జి సిబ్బందికి శిక్షణ ఇచ్చుటకు ఒక ప్రత్యేక అత్యున్నత శిక్షణా కేంద్రమును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఇది క్రమానుగత పోలీసింగ్ విధులకు భిన్నమైన అసాధారణ శారీరక మరియు మానసిక నైపుణ్యాలు అవసరమయ్యే అత్యంత ప్రత్యేక కార్యము.

ఉత్తరువు మరియు నియమములను ఉంచుట.

13. 11వ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని జారీచేసిన లేదా చేసిన వెంటనే అప్పుడు సమావేశమునందున్నచో శాసనమండలి యొక్క ప్రతియొక సదనము సమక్షములో మొత్తము ముప్పై దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములోగాని లేదా రెండు లేదా అంతకు ఎక్కువ అనుక్రమ సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన తదనంతర సమావేశములోగాని లేదా పైన పేర్కొనిన అనుక్రమ సమావేశములు ముగియుటకు పూర్వము ఉభయసభలు ఆ ఉత్తరువు లేదా నియమము ఏదేని మార్పు చేయుటకు లేదా నియమమును చేయుటకు అంగీకరించినచో లేదా ఆ ఉత్తరువు లేదా నియమము చేయరాదని ఉభయ సభలు అంగీకరించినప్పుడు ఉత్తరువు లేదా నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దు అగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ ఉత్తరువు లేదా నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

ప్రస్తుత ప్రత్యేక రక్షణ గ్రూపు విషయమై నిబంధన.

14. (1) ఈ చట్టము ప్రారంభములో ఉనికిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపు, ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన గ్రూపుగా భావించబడవలెను.

(2) ఈ చట్టము ప్రారంభములో ఉనికిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపుకు చెందిన సభ్యులు, ఈ చట్టము క్రింద అట్లు నియమించబడినట్లుగా భావించబడవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపు ఏర్పాటుకు సంబంధించి మరియు నియమించబడిన ఎవరేని వ్యక్తికి సంబంధించి ఈ చట్టము ప్రారంభమునకు ముందు చేయబడినదైననూ లేక తీసుకొనబడిన ఏదేని చర్య, ఈ చట్టము క్రింద అట్టి పనిచేయబడినట్లుగానే లేదా చర్య తీసుకొనబడినట్లుగానే భావించబడి శాసనమాన్యతను కలిగియుండును.

## ఉద్దేశాలు - కారణాలు

గౌరవ ముఖ్యమంత్రి మరియు అతని సమీప కుటుంబ సభ్యులకు సమీప భద్రతను కల్పించే కీలక బాధ్యతను ఆంధ్రప్రదేశ్ నిఘా శాఖకు చెందిన ఎస్ఎస్‌జి (ప్రత్యేక భద్రతా గ్రూపు)కి అప్పగించుట జరిగింది. ఈ విధులు నిర్వహించడంలో అత్యంత ప్రత్యేక నైపుణ్యాలు మరియు అత్యంత సున్నితత్వం అవసరం.

ఎస్ఎస్‌జి సంస్థ విశ్వసనీయత మరియు చట్టబద్ధతను మరింత పెంచడానికి మరియు జవాబుదారీతనం ఉండేటట్లు చూడడానికిగాను దాని కార్యకలాపాలకు అవసరమైన చట్టబద్ధ స్వరూపాన్ని ఏర్పాటు చేసే ఒక శాసనమును చేయాలని ప్రతిపాదించడమయింది. ఈ శాసనమాన్యత, గ్రూపు బాధ్యతలను ప్రాముఖ్యతను బలపరుస్తుంది. కార్యవిధానములను ఏర్పాటు చేస్తుంది మరియు స్టేక్ హోల్డందరికి తగిన జవాబుదారీతనం ఉండేటట్లు చూస్తుంది. అదనంగా ఇది హెచ్‌సిఎం భద్రత సజావుగా ఉండేటట్లు చూడడంలో తమ విధులను నిర్వహించడానికి అవసరమైన చట్టబద్ధ రక్షణ శక్తిని ఎస్ఎస్‌జి సిబ్బందికి ఇస్తుంది.

ఈ బిల్లు పై ఉద్దేశాలు మరియు నిర్ణయాలను అమలుచేయుటకు ఉద్దేశిస్తుంది.

తానేటి వనిత,<br>
హోం మరియు<br>
విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 2(డి), 2(ఎఫ్), 4(2), 8(బి), 11(1) మరియు 11(2)(బి)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

తానేటి వనిత,
హోం మరియు
విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భద్రతా గ్రూపు బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

తానేటి వనిత,
హోం మరియు
విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి

**డా. పి.పి.కె. రామాచార్యులు,**
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.